క్లుప్తంగా

150 మంది మహిళలకు చీరల పంపిణీ



అమ్మా భగవాన్ చిత్ర పటం పేద మహిళలకు చీరలు అందిస్తున్న సూర్యారావు, అయ్యప్ప

కె.కోటపాడు : ఆనందపురంలో అమ్మా భగవాన్(అమ్మా పద్మావతి) 71వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని అమ్మా భగవాన్ భక్త సంఘం మండల అధ్యక్షుడు విన్నకోట సూర్యారావు, ఆయన కుమారుడు అయ్యప్ప పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మా భగవాన్ చిత్ర పటం వద్ద పూజలు చేసి, వెండి పాదుకులకు క్షీరాభిషేకం జరిపారు. కె.కోటపాడు, దేవరాపల్లి మండలాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం 150 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు, గ్రామ సర్పంచ్ వంటాకు అప్పాజి, మాజీ ఉప సర్పంచ్ వంటాకు మహేష్, వేచలపు చిట్టిబాబు, భవిరిశెట్టి రాజా పాల్గొన్నారు.

చలో విజయవాడ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గోపీనాథ్, తదితరులు

నర్సీపట్నం:ఏపీ సీపీఎస్‌ఈఏ ఆధ్వర్యంలో సీపీఎస్ రద్దుకు సెప్టెంబర్ 1న చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు డి.గోపీనాథ్ పిలుపునిచ్చారు. ఏపీ సీపీఎస్‌ఈఏ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన పోస్టర్ ఆవిష్కరణలో ఆయన మాట్లాడుతూ ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. చలో విజయవాడ కార్యక్రమానికి పీఆర్‌టీయూ సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీపీఎస్‌ఈఏ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఆర్.అప్పలరాజు, గాడి సూర్యప్రకాస్, డి.వి.ఆర్.మూర్తి, గణేష్, అప్పలనాయుడు, రాజు, ఈశ్వర్ పాల్గొన్నారు.

పీఏసీఎస్ పాలకవర్గ సభ్యులకు సత్కారం

రోలుగుంట: మండల కేంద్రం రోలుగుంట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పర్సన్ ఇన్‌చార్జిగా నియమితులైన సుర్ల బాబునాయుడు, డైరెక్టర్లు యర్రంశెట్టి శ్రీనివాస రావు, బుంగా అప్పారావును చోడవరం ఎమ్మెల్యే రాజు, టీడీపీ నాయకులు శనివారం సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కోసం పాలకవర్గం కృషి చేయాలన్నారు. అనంతరం భవనం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గుములూరి చంద్రమౌలి, నారాయణరావు, ఉండా రమణ తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నంను జిల్లా కేంద్రంగా ప్రకటించాలి



నేతల నాగేశ్వరరావు

నర్సీపట్నం: చారిత్రాత్మకమైన నర్సీపట్నంను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని జైభీమ్ రావు భారత్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నేతల నాగేశ్వరరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆయన మాట్లాడుతూ వివిధ అంశాలను ప్రామాణికంగా తీసుకుని నర్సీపట్నాన్ని జిల్లా కేంద్రంగా చేయాలన్నారు. జిల్లా కేంద్రమైతే ఏజెన్సీ, మైదాన ప్రాంత ప్రజలకు మేలు చేకూరుతుందన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో నర్సీపట్నం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. నర్సీపట్నంలో దాదాపు 18 ప్రభుత్వ శాఖలకు శాశ్వత భవనాలు, విశాలమైన స్థలాలు ఉన్నాయన్నారు. జిల్లా కేంద్రం ఏర్పాటుకు అవసరమైన సౌకర్యాలు ఉన్నాయన్నారు. దీనిపై ప్రభుత్వం పునరాలోచన చేయాలన్నారు.

గ్రామాల్లో వీహెచ్‌పీ ర్యాలీ



కె.జె.పురంలో ర్యాలీ నిర్వహిస్తున్న వీహెచ్‌పీ నాయకులు

మాడుగుల రూరల్: విశ్వ హిందూ పరిషత్(వీహెచ్‌పీ) స్థాపన దివాస్ సందర్భంగా పలు గ్రామాలల్లో శనివారం ర్యాలీలు నిర్వహించారు. వీహెచ్‌పీ జిల్లా ఉపాధ్యక్షుడు రాపేట రామకొండలరావు సారథ్యంలో కె.జె.పురంలో కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా ఈ ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో సమరతా ప్రముఖ్ పరిమి కాసుల జగ్గారావు, బొడ్డేడ అరుణ, గ్రామ కమిటీ సభ్యులు సాలాపు జగన్నాథరావు, పలువురు భక్తులు పాల్గొన్నారు.

భుక్తినిస్తున్న భక్త వరదుడు

- చొడవాడలో భారీగా వినాయక విగ్రహాల తయారీ
- ఆకర్షణీయ రూపాల్లో గణనాథుని విగ్రహాలకు ప్రాణం పోస్తున్న తయారీదారులు
- ఉమ్మడి విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, తూర్పుగోదావరి, ఒడిశాకు ఎగుమతులు
- అడుగు ఎత్తు నుంచి 13 అడుగుల ఎత్తు వరకూ విగ్రహాల తయారీ
- 1500లకు పైగా వినాయక ప్రతిమల తయారీతో స్వయం ఉపాధి పొందుతున్న యువకులు



చొడువాడలో వినాయక విగ్రహాలకు తుది మెరుగులు దిద్దుతున్న తయారీదారుడు



తుది మెరుగులు దిద్దుకుంటున్న 13 అడుగుల భారీ వినాయక విగ్రహం



శ్రీకాకుళం జిల్లాకు వాహనాలలో వినాయక విగ్రహాలను తరలిస్తున్న దృశ్యం

కె.కోటపాడు : విభిన్న రూపాల్లో వినాయక విగ్రహాలు చొడువాడ గ్రామంలో రూపుదిద్దుకుంటున్నాయి. వినాయక నవరాత్రి పర్వదిన సమయాల్లో మండపాల్లో ఏర్పాటుకు ఈ విగ్రహాలను వివిధ రకాల ఆకృతులలో ఆకర్షణీయంగా తయారీదారులు తీర్చిదిద్దుతున్నారు. వినాయక విగ్రహాల తయారీలో అనకాపల్లి జిల్లాలో చొడువాడ ప్రత్యేకంగా గుర్తింపు పొందింది. ఈ ఏడాది అడుగు ఎత్తు నుంచి 13 అడుగుల ఎత్తు వరకూ గల వినాయక విగ్రహాలను తయారు చేస్తున్నారు. ఈ నెల 27న వినాయక చవితి పర్వదినం కావడంతో ఇప్పటి నుంచే వినాయక విగ్రహాల కొనుగోలుదారులతో తయారీ కేంద్రాల వద్ద సందడి నెలకొంది.

1500 వినాయక విగ్రహాల తయారీ..

గ్రామానికి చెందిన 120 మంది యువకులు, మహిళలు ఈ వినాయక విగ్రహాల తయారీని చేపడుతున్నారు. మట్టితో తయారీ చేసిన వస్తువుల కొనుగోలు క్రమేపీ తగ్గుముఖం పట్టడంతో గ్రామంలో పలువురు ప్రత్యామ్నాయ వృత్తులపై దృష్టి సారించారు. హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో వినాయక విగ్రహాల తయారీలో శిక్షణ పొందారు. శిక్షణ పొందిన వారు చొడువాడ గ్రామంలో మరికొందరు స్నేహితులతో కలిసి విగ్రహాల తయారీ చేపట్టారు. వినాయక చవితికి ఐదు నెలల ముందుగానే ఈ గ్రామంలో విగ్రహాల తయారీని ప్రారంభించారు.

తక్కువ ధరలకే అమ్మకాలు



వినాయక విగ్రహాల తయారీలో శిక్షణ పొందాం. చొడువాడలో తయారు చేసిన వినాయక విగ్రహాలకు జిల్లాతో పాటు ఇతర జిల్లాల్లో మంచి డిమాండ్ ఉంది. ఈ ఏడాది పార్వతీ తనయ వినాయకుడు, పంచముఖ వినాయకుడు, తుంబుర నారద వినాయకుడు, శివలింగధారుడైన వినాయకుడితో పాటు పలు ఆకర్షణీయమైన రూపాలలో విగ్రహాలు రూపొందించాం. సొంత గ్రామంలోనే తయారీ ద్వారా ఉపాధి పొందడంతో తక్కువ ధరలకే విగ్రహాలు అందించగలుగుతున్నాం.

-ఎం.ఈశ్వరరావు, విగ్రహాల తయారీదారు, చొడువాడ

ఆకర్షణీయమైన రూపాల్లో...

చొడువాడలో తయారీ చేపట్టిన వినాయక విగ్రహాలకు మంచి డిమాండ్ ఉంటుంది. ఆకర్షణీయమైన రూపాల్లో గణనాథులను రూపుదిద్దడంతో కొనుగోలు చేసేందుకు భక్తులు పెద్ద ఎత్తున ఆసక్తి చూపుతుంటారు. ఇక్కడ తయారైన విగ్రహాలను ఉమ్మడి విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, తూర్పు గోదావరితో పాటు ఒడిశా రాష్ట్రాలకు సైతం తరలించి విక్రయిస్తుంటారు.

మాదక ద్రవ్యాల నిర్మూలనకు సహకరించాలి



మాట్లాడుతున్న సీఐ రేవతమ్మ

నర్సీపట్నం: మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని రూరల్ సీఐ ఎల్.రేవతమ్మ పిలుపునిచ్చారు. నర్సీపట్నం మండలం వేములపూడి బీసీ హాస్టల్‌లో శనివారం మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మత్తుకు బానిసై యువత భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారన్నారు. మాదకద్రవ్యాల వల్ల కలిగి దుష్ప్రభావాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలన్నారు. సురక్షిత సమాజ నిర్మాణంలో యువత, విద్యార్థులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్ఐ రాజారావు, హాస్టల్ వార్డెన్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ‘108’ ఆవిర్భావ దినోత్సవం



సిబ్బందిని సన్మానిస్తున్న యూనియన్ నాయకులు

నర్సీపట్నం: ఆపదలో ఉన్న వారికి సంజీవినీలా ఉపయోగపడుతున్న 108 వాహనాల ఆవిర్భావ దినోత్సవాన్ని యూనియన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. సేవలు అందించడంలో కీలక పాత్ర పోషించిన పైలెట్, ఈఎంటీలను యూనియన్ నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా 108 కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ యూనియన్ స్టేట్ ట్రెజరర్ మల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ 108 వాహనాలు అందుబాటులోకి వచ్చి 20 ఏళ్లు అవుతుందన్నారు. మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం వాహనాలను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రిఫరల్ కోసం ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు, యూనియన్ సభ్యులు ప్రసాద్, రాజు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విభాగాలకు అధ్యక్షుల నియామకం

గొలుగొండ: మండలంలో పలు విభాగాలకు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు అధ్యక్షుల నియామకం జరిగింది. నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆదేశాల మేరకు కమిటీ సభ్యుల పేర్లను ప్రకటించారు. గొలుగొండ మండలంలో బీసీ విభాగం కమిటీ అధ్యక్షుడిగా యాళ్ల సన్యాసినాయడు, సాంస్కృతిక విభాగం అధ్యకుడిగా కసవరాజు సత్యనారాయణ, దివ్యాంగుల విభాగం అధ్యక్షుడిగా కిల్లాడ కన్నయ్యనాయుడు, మహిళా విభాగం అధ్యక్షురాలిగా జక్కు నాగమణి, పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షుడిగా చింతల బుల్లిప్రసాద్, ప్రచార విభాగం అధ్యక్షుడిగా పెట్ల రమణ, ఆర్టీఐ విభాగం అధ్యక్షుడిగా తోకల సంతోష్‌కుమార్, రైతు విభాగం అధ్యక్షుడిగా కసిరెడ్డి సత్యనారాయణ, ఎస్సీ విభాగం అధ్యక్షుడిగా కసిపెల్లి అప్పారావు, సోషల్ మీడియా అధ్యక్షుడిగా బైలపూడి నాని, ఎస్టీ విభాగం అధ్యక్షుడిగా బిడిజాన మల్లేశ్వర్రావు, మండల విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా మేడిశెట్టి అప్పలనాయడు, మండల వాణిజ్య విభాగం అధ్యక్షుడిగా పోతల సత్యనారాయణ, మండల వలంటీర్ల విభాగం అధ్యక్షుడిగా రాయపురెడి హరీస్, మండల యువజన విభాగం అధ్యక్షుడిగా మాకిరెడ్డి రామకృష్ణనాయుడును నియమించారు.

నేత్ర వైద్య శిబిరం నేడు

దేవరాపల్లి: దేవరాపల్లిలోని సత్యసాయి మందిరం వద్ద ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఏపీ ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ కంటి ఆస్పత్రి సౌజన్యంతో నిర్వహించే ఈ శిబిరాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఈ శిభిరం జరుగుతుందన్నారు.

ముకుందా .. మురారీ..

- ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు
- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు
- రాధాకృష్ణుల వేషధారణలో అలరించిన చిన్నారులు



ఎం.కోడూరు వేణుగోపాల స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



మాడుగుల వేణుగోపాలస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



రైవాడలో ఎడ్ల బండిపై శ్రీకృష్ణుని విగ్రహాన్ని భారీ ఊరేగింపుగా తీసుకువస్తున్న భక్తులు



బంగారుమెట్టలో కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న భక్తులు



చోడవరంలో వేణుగోపాలస్వామి ఆలయంలో శ్రీకృష్ణుడికి పూజలు చేస్తున్న అర్చకులు



నర్సీపట్నం కృష్ణాబజార్‌లో శ్రీకృష్ణుడిని దర్శించుకున్న భక్తులు



గుల్లేపల్లి కృష్ణాలయంలో పూజలు చేస్తున్న సర్పంచ్ దేముళ్ళు, భక్తులు

నర్సీపట్నం: శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శనివారం వాడవాడలా ఘనంగా జరిగాయి. భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. రాధాకృష్ణుల వేషధారణలో పలువురు చిన్నారులు ఆకట్టుకున్నారు. నర్సీపట్నం కృష్ణాబజార్‌లోని శ్రీకృష్ణ మందిరంలో స్వామి వారి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఐదు రోడ్ల జంక్షన్‌లోని శ్రీబాల వినాయక స్వామి ఆలయంలో శ్రీకృష్ణుడికి అర్చన, గోమాత పూజ నిర్వహించారు.

మాడుగుల రూరల్: శ్రీకృష్ణాష్టమి వేడుకలు కె.జె.పురం, ఎం.కోడూరు గ్రామాల్లో ఘనంగా జరిగాయి. కె.జె.పురం సీతారామస్వామి ఆలయంలోని శ్రీకృష్ణుడికి పూజలు, అభిషేకాలు, చేశారు. అంతకు ముందు శ్రీకృష్ణుడిని విగ్రహాన్ని వీధుల్లో ఊరేగించారు. సాయంత్రం భజనలు, ఉట్టి కొట్టే కార్యక్రమాలు నిర్వహించారు. ఎం.కోడూరు వేణుగోపాలస్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మధ్యాహ్నం అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొల్లవిల్లి సంజీవిరావు, ఎంపీటీసీ సభ్యులు ముమ్మిన రమణబాబు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు పడాల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

చోడవరం: స్థానిక వేణుగోపాలస్వామి ఆలయంలో శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు చేశారు. తిరుమల తిరుపతి దాసరి సాహిత్య కోలాటం బృందం కోలాటం మధ్య స్వామివారి జన్మాష్టమి వేడుకలు ఎంతో సందడిగా జరిగాయి. ఆలయ అర్చకుడు కొడమంచిలి చలపతిరావు ప్రత్యేక పూజలు చేశారు. వెంకన్నపాలెం, గంధవరం గ్రామాల్లోని శ్రీకృష్ణుడి ఆలయాల్లో వేడుకలు సంబరంగా జరిగాయి. ఉట్లు కొట్టి యువకులంతా సందడి చేశారు. రాధాకృష్ణుల విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై ఉంచి తిరు వీధోత్సవం నిర్వహించారు.

బుచ్చెయ్యపేట: మండలంలో వడ్డాది, బుచ్చెయ్యపేట, మల్లాం, ఎల్‌బీ పురం, పీడీ పాలెం, ఆర్.శివరాంపురం, పెదపూడి, కృష్ణానగర్, బంగారుమెట్ట, తదితర గ్రామాల్లోని శ్రీకృష్ణుని ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆయా ఆలయాల వద్ద అన్నసమారాధనలు నిర్వహించి, సాయంత్రం ఉట్టి కొట్టే పోటీలు ఏర్పాటు చేశారు.

కె.కోటపాడు : గుల్లేపల్లి గ్రామంలో శ్రీకృష్ణుని ఆలయంలో యాదవ సంఘం సభ్యులతో కలిసి సర్పంచ్ బండారు దేముళ్ళు ప్రత్యేక పూజలు చేశారు. యాదవ సంఘం అధ్యక్షుడు దొప్ప ఎర్రునాయుడు, బోర గంగునాయుడు, నాగేష్, జి.గోవింద, సూరి దేముడు, సీముసురు నూకరాజు, సానబోయిన నూకాలు, తాతాజీ, అచ్చిబాబు, బోద్దాన రమణాయాదవ్ పాల్గొన్నారు. గొల్లలపాలెం, ఎ.కోడూరు, కె.కోటపాడు, మర్రివలస, సూదివలస, గొండుపాలెం, గరుగుబిల్లి గ్రామాల్లో కూడా శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి.

రావికమతం: మండలంలో దొండపూడి, కొత్తకోట గ్రామాల్లో కృష్ణాష్టమి వేడుకలు సందడిగా సాగాయి. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి, సాయంత్రం ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. విజేతలకు గ్రామ పెద్దలు బహుమతులు అందజేశారు. కొత్తకోటలో బలరాం యాదవ్ సంఘం ఆధ్వర్యంలో అన్నసమారాధన నిర్వహించారు. శ్రీకృష్ణుడి వేషధారణలో పలువురు చిన్నారులు ఆకట్టుకున్నాయి.

చీడికాడ: మండలంలోని చుక్కపల్లి, బి.సింగవరం, అప్పలరాజుపురం గ్రామాల్లో శ్రీకృష్ణుని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. తప్పెటగుళ్లు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అప్పలరాజుపురం శ్రీకృష్ణ దేవాలయంలో జరిగిన భగవద్గీత పోటీలు అలరించాయి.

మాడుగుల: సత్యవరంలో చిన్ని కృష్ణుడి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి మహిళల కోలాటం నడుమ గ్రామంలో ఊరేగించారు. అనంతరం పెద్దేరు నదిలో నిమజ్జనోత్సవం చేశారు. మాడుగుల వేణుగోపాల స్వామి ఆలయంలో వీహెచ్‌పీ జిల్లా ఉపాధ్యక్షుడు రాపేట రామకొండలరావు, మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు పుట్టా మురళీకృష్ణ, భక్తులు పెద్ద సంఖ్యలో పూజలు చేశారు. జగ్గన్నదావిడి వద్ద గల శ్రీకృష్ణుడు ఆలయంలో వేడుకలు నిర్వహించారు.

దేవరాపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. దేవరాపల్లిలో జరిగిన కృష్ణాష్టమి వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. రైవాడలో శ్రీకృష్ణుని విగ్రహాన్ని ఎడ్ల బండిపై దేవరాపల్లి నుంచి రైవాడకు భారీ ఊరేగింపుగా తీసుకువచ్చి స్థానిక రామాలయంలో ప్రతిష్టించారు. ఉట్టి మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. తెనుగుపూడి శివారు గొల్లపేట, పెదనందిపల్లి, సీతంపేట, బోయిలకింతాడ తదితర గ్రామాల్లో కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు.

రోలుగుంట: మండంలోని కొండపాలెం, కొవ్వూరు, కొమరవోలు, గొల్లపేట, అడ్డసరం, కళ్యాణ కొత్తూరు గ్రామాల్లోని యాదవులు శ్రీకృష్ణాష్టమిని ఘనంగా జరుపుకొన్నారు. చిన్నారులు రాధాకృష్ణులు, గోపికల వేషధారణలో ఆకట్టుకున్నారు.

మాకవరపాలెం: మండలంలోని గిడుతూరు, రాచపల్లి, అడిగర్లపాలెం, మాకవరపాలెంలో ఉన్న కృష్ణుడి ఆలయాలకు భక్తులు అధిక సంఖ్యలో చేరుకుని కృష్ణుడిని దర్శించుకున్నారు. మాకవరపాలెంతోపాటు పలు గ్రామాల్లో అన్నసమారాధనలు నిర్వహించారు. అడిగర్లపాలెంలో త్రైత సిద్ధాంత భగవద్గీతకు సంబంధించి భక్తులకు వివరించారు. ఈ నెల 24 వరకు ఆలయంలో నిత్యం ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.

గొలుగొండ: మండలంలో గొలుగొండ, ఏటిగైరంపేట, ఏఎల్‌పురం, కృష్ణదేవిపేట,పోలవరం, ఎర్రవరం, ఎరకంపేట తదితర గ్రామాల్లో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. గొలుగొండ, ఏఎల్ పురం గ్రామాల్లో అన్నసమారాధన నిర్వహించారు.

నాతవరం: మండలంలో నాతవరం, జిల్లేడుపూడి, పి.కె.గూడెం, నాయుడుపాలెం గ్రామాల్లోని శ్రీకృష్ణుడి ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు శ్రీకృష్ణుడిని దర్శించి మొక్కులు చెల్లించుకున్నారు.



కె.జె.పురంలో శ్రీకృష్ణుడి ఊరేగింపులో భక్తులు



రైవాడలో శ్రీకృష్ణుడికి పూజలు చేస్తున్న భక్తులు




కొండపాలెంలో రాధాకృష్ణుల వేషధారణలో చిన్నారులు



అడిగర్లపాలెంలో వేడుకల్లో పాల్గొన్న స్థానికులు


ఆర్‌టీఈ ప్రకారం చెల్లించే మొత్తాన్ని రూ.15వేలకు పెంచాలి




మాట్లాడుతున్న బంగారురాజు

కె.కోటపాడు : ఆర్‌టీఈ ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత సీట్లు పొందిన విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించే మొత్తాన్ని రూ.15వేలకు పెంచాలని విశాఖ రీజియన్ అన్ ఎయిడెడ్ రికగ్నైజ్డ్ స్కూల్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు బంగారురాజు డిమాండ్ చేశారు. చొడువాడ గ్రామంలో అసోసియేషన్ వార్షిక సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఆర్‌టీఈ ప్రకారం విద్యార్థులకు 10,500 మాత్రమే ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఈ మొత్తాన్ని పెంచితే ప్రైవేట్ విద్యా సంస్థల నిర్వహణకు ప్రభుత్వం తోడ్పాటును అందించినట్లు ఉంటుందన్నారు. ఈ సమావేశంలో విశాఖ రీజియన్ అన్ ఎయిడెడ్ రికగ్నైజ్డ్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.వి.రామరాజు, ప్రకాష్, బి.రామకృష్ణ, బీవీఎస్ వేణు, రాజశేఖర్, మహతి రాజు, ఎంఎంకే రాజు, దీవి దత్తు పాల్గొన్నారు.

దివ్యాంగ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు





మంత్రి నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న బాల సరస్వతి, గణేశ్

రావికమతం: ఇటీవల జరిగిన రాష్ట్ర, జాతీయ స్థాయి ప్రత్యేక ఒలింపిక్ క్రీడా పోటీల్లో దివ్యాంగ విద్యార్థులు అప్పికొండ గణేశ్, నక్కరాజు బాల సరస్వతి సత్తా చాటారు. ఈ మేరకు అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో శుక్రవారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవంలో హోంమంత్రి అనిత, కలెక్టర్ విజయ కృష్ణన్ చేతుల మీదుగా వారు ప్రశంసాపత్రాలు అందుకున్నారు. వారిని ప్రత్యేక ఉపాధ్యాయులు మహలక్ష్మీనాయుడు, జగన్నాథనాయుడు, డీఈవో గిడ్డి అప్పారావునాయుడు, జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు అధికారి డాక్టర్ ఆర్.జయప్రకాశ్, జిల్లా సహిత విద్య సమన్వయాధికారి రామకృష్ణ అభినందించారు.

అనుమతి లేకుండా తరలిస్తున్న కలప పట్టివేత

నర్సీపట్నం: అనుమతులు లేకుండా తరలిస్తున్న కలప వాహనాన్ని సీజ్ చేశామని రేంజర్ కె.వి.రాజేశ్వరరావు తెలిపారు. అనుమతులు లేకుండా ధ్వజ స్తంభానికి వినియోగించే సోముడు కలపను తరలిస్తుండగా గొలుగొండ మండలం యర్రవరం చెక్‌పోస్టు సిబ్బంది పట్టుకున్నారన్నారు. ఈ కలపను రంపచోడవరం నుంచి తీసుకువస్తున్నారని తెలిపారు. కలప రవాణా నిమిత్తం రంపచోడవరం రేంజర్‌కు కలపకు సంబంధించిన వ్యక్తులు రూ.50 వేలు సీపీజీ కట్టారన్నారు. నరికేందుకు ఎలాంటి అనుమతులు తీసుకోలేదని, కలప, ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని డిపోకు తరలించామని రేంజర్ తెలిపారు. పట్టుకున్న కలప విలువ సుమారు రూ.68 వేలు ఉంటుందన్నారు.